క్లుప్తంగా

ఆత్మీయ సన్మానం



బంగారుమెట్ట సచివాలయ ఉద్యోగులను సన్మానిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, నేతలు

ముంచంగిపుట్టు: మండలంలోని బంగారుమెట్ట గ్రామ సచివాలయంలో ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులకు శుక్రవారం స్థానికులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వి.రత్న, ఎంపీటీసీ సభ్యురాలు కొండమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు జగన్నాథం, మోహన్‌రావు తదితరులు బదిలీపై వెళ్తున్న ఏడుగురు సచివాలయ ఉద్యోగులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను పలువురు కొనియాడారు.

పంట వివరాలు నమోదు చేసుకోవాలి

చింతపల్లి: మండలంలో రాజ్‌మా విత్తనాలు కావలసిన గిరిజన రైతాంగం రైతు సేవా కేంద్రంలో ఈ నెల 30 లోగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. గత సంవత్సరం ఈ పంట వేసుకున్న రైతులు పంట నమోదు పత్రాన్ని సమర్పించాలని,కొత్తగా విత్తనాలు అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రంలో పట్టా పాసు పుస్తకం, ఆధార్‌కార్డుతో నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వాహన తనిఖీలు



ఉరుము జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ షణ్ముఖరావు

జి.మాడుగుల: మండల కేంద్రంలోని జి.మాడుగుల–చింతపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డులో శుక్రవారం ఉరుము జంక్షన్ వద్ద ఎస్‌ఐ షణ్ముఖరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేశారు. వాహన రికార్డులు, లైసెన్స్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనచోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ద్విచక్రవాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. సీఆర్‌పీఎఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



కొమరాపురంలో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ చినబాబు

రాజవొమ్మంగి: మండలంలోని కొమరాపురం గ్రామంలో ఎస్‌ఐ చినబాబు శుక్రవారం పర్యటించారు. గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, యువత వాటికి దూరంగా ఉండాలన్నారు. సారా తయారీ, విక్రయాలు, గంజాయి సాగు, రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని హితవు పలికారు. గ్రామంలో బాల్యవివాహాలు జరుగకుండా గ్రామస్తులు చూడాలని కోరారు. వాహనచోదకులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామస్తులతో కలిసి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. సాయుధ స్పెషల్ పోలీసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేస్తున్న దృశ్యం

రంపచోడవరం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రపంచ జూనోటిక్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు హీఫర్ ఇంటర్నేషనల్ , నవజీవన్ సంస్థ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. పశుసంవర్ధశాఖ డీడీ శ్రీనివాసరావు, డాక్టర్ షరీఫ్‌లు పాల్గొని జూనోటిక్ వ్యాధులపై అవగాహన కల్పించారు. బీడీవో ఎం.నాగేశ్వరరావు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతో లాభం

అనకాపల్లి టౌన్: ప్రకృతి వ్యవసాయంతో అనేక లాభాలున్నాయని, ఎరువులు, పురుగులు మందులు వాడకం తగ్గితే మనుషులు ఆరోగ్యంగా ఉంటారని వ్యవసాయ శాఖ మార్కెటింగ్ ఇన్‌చార్జ్ సిరసపల్లి అప్పలరాజు తెలిపారు. మండలంలోని దిబ్బపాలెంలో ప్రకృతి వ్యవసాయం విధానంలో బీజామృతంతో విత్తన శుద్ధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల వరినారుకు ఎటువంటి తెగుళ్లు సోకవన్నారు. పంట కూడా ఆరోగ్యంగా ఏపుగా పెరుగుతుందన్నారు.

ప్రయాణం.. భయం భయం

- మలుపుల వద్ద పొంచి ఉన్న ముప్పు
- కానరాని హెచ్చరిక బోర్డులు, రక్షణ గోడలు
- ఘాట్ మార్గంలో తరచూ ప్రమాదాలు
- ఆందోళనలో వాహనచోదకులు, గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు



నిత్యం ప్రమాదాలు జరిగే అంటబొంగు మలుపు



అంటబొంగు మలుపు వద్ద ఇటీవల ప్రమాదానికి గురైన వ్యాన్

ముంచంగిపుట్టు: మండలంలోని బరడ, లక్ష్మీపురం పంచాయతీలకు వెళ్లే ఘాట్ మార్గంలో మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. వాహనచోదకులు భయం భయంగా ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో గుమ్మసిరగంపుట్టు నుంచి బరడ పంచాయతీ కేంద్రం మీదగా లక్ష్మీపురం వెళ్లే 14 కిలోమీటర్ల దారిలో 46 మలుపులు ఉన్నాయి. ప్రస్తుతం రహదారికి ఇరువైపులా ఏపుగా పిచ్చిమొక్కలు పెరిగిపోవడం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారి దారుణంగా మారింది. **ఈ ఘాట్‌రోడ్డులో పలుచోట్ల కొండచరియలు విరిగి పడి కోతకు** గురయ్యాయి. దీంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడ్డాయి. దీనికి తోడు మలుపుల వద్ద ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు.

చోద్యం చూస్తున్న అధికారులు

ఘాట్ మార్గంలో ఎటువంటి రక్షణ గోడలు సైతం లేవు. ముఖ్యంగా అంటబొంగు, పేటుపూల్లేటి, హంసబంధ మలుపులు అత్యంత ప్రమాదకరంగా మారాయి. గత ఏడాది కాలంలో 16 సార్లు వాహన ప్రమాదాలు జరిగాయి. ముగ్గురు మృతి చెందగా, 60 మంది వరకు గాయాలయ్యాయి. ప్రమాదాలు **జరుగుతున్నా పంచాయతీ రాజ్ అధికారులలో మాత్రం ఎటువంటి చలనం ఉండడంలేదని పలువురు చెబుతున్నారు. దీంతో పాటు బరడ నుంచి లబ్బారు వెళ్లే మార్గంలో డైనిజోలా వద్ద** కల్వర్టు సైతం గత ఏడాది కుంగిపోయింది. నేటికి నూతన కల్వర్టు నిర్మించలేదు. రాకపోకలు చేసే వాహనదారులు అవస్థలు పడుతూ రాకపోకలు చేస్తున్నారు. తక్షణమే పీఆర్ అధికారులు స్పందించి లక్ష్మీపురం నుంచి బరడ మీదగా లబ్బారు, గుమ్మసిరగంపుట్టు వచ్చే మార్గాల్లో జంగిల్ క్లియరెన్స్ చేయడంతో పాటు ప్రమాదకర మలుపులు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఘాట్‌రోడ్డులో రక్షణ గోడలు నిర్మించాలని లక్ష్మీపురం, బరడ సర్పంచులు త్రినాథ్, పార్వతి స్థానికులు కోరుతున్నారు.



రక్షణ గోడ లేని పేటుపూల్లేటి ఘాట్ రోడ్డు

అధికారులు స్పందించాలి

ఘాట్‌రోడ్డు అధ్వానంగా మారింది. పలుచోట్ల రక్షణ గోడలు శిథిలమై ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగాయి. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

– కిల్లో గోవింద్, లక్ష్మీపురం

రహదారి కోసం వినతి



రహదారి సమస్యను గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామారావుకు వివరిస్తున్న గ్రామస్తులు

రాజవొమ్మంగి: మండల కేంద్రం నుంచి వయ్యేడు మీదుగా బూరుగపల్లి వెళ్లే సుమారు 5 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తి చేయాలని పలువురు స్థానికులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ రోడ్డు కోసం ఇప్పటికే నిధులు మంజూరైనా అధికారుల నిర్లక్ష్యంగా పనులు అసంపూర్తిగా వదిలేశారని ఆరోపించారు. **గ్రామానికి రహదారి సదుపాయం** లేక వర్షాకా**లంలో నానా ఇబ్బంది పడుతున్నామ**ని వారు ఆవే**దన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవా** రం గ్రామా**నికి వచ్చిన గిరిజన సంఘం రాష్ట్ర అధ్య**క్షుడు లోతా **రామారావుకు స్థానికులు రోడ్డు సమ**స్యపై వినతి పత్రం అందజేశారు. రహదారి నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలని విన్నవించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

చట్టాలపై అవగాహన అవసరం



కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ పాపినాయుడు

డుంబ్రిగుడ: పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు **చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని** ఎస్‌ఐ కె పాపి**నాయుడు అన్నారు. మండల కేంద్రంలో**ని కస్తూర్బా **గాంధీ విద్యాలయంలో శుక్రవారం** నిర్వహించిన **కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి**గా పాల్గొ**న్నారు. ఈ సందర్భంగా ఆయన** మాట్లాడుతూ **బాలిక సంరక్షణ, పోక్సో తదితర చట్టా**లను వివరిం**చారు. పాఠశాల స్థాయిలోనే ఉన్నత** స్థాయి చదువు**లకు బాటలు వేయాలన్నారు.** ప్రణాళికబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులు, పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.భవాని, ఉపాధ్యాయులు, సిబ్బందితో పాటు పోలీసులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం



మాట్లాడుతున్న నాయకుడు వెంకటరమణ

చింతపల్లి: అల్లూరి జిల్లాలో సీపీఐ పూర్వవైభావానికి కార్యకర్తలు శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకట రమణ అన్నారు. చింతపల్లి గిరిజన్ భవన్‌లో జిల్లా సమితి సమావేశం శుక్రవారం మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలన్నా రు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తలపెట్టిన లేబర్ కోడ్‌ల రద్దుకు చేపడుతున్న దేశవ్యాప్త సమ్మె విజయవంతం కోసం అన్ని వర్గాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. పర్యావరణానికి హాని కలిగించే ప్రాజెక్టుల ఏర్పాటు కు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకరి విష్ణుమూర్తి, అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజుబాబు, ఎర్రబొమ్మలు ఎంపీటీసి సత్తిబాబు, నాయకులు షేక్ రహీమాన్ విష్ణుమూర్తి, రమణ, చిన్నారావు, రాధాకృష్ణ మల్లేశ్వరరావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు

కొయ్యూరు: అల్లూరి వర్ధంతి సందర్భంగా మేలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో రన్నర‌ప్‌గా రాజేంద్రపాలెం జట్టు నిలిచింది. కృష్ణాదేవిపేటలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, రవీంద్ర, అనిత, దుర్గేశ్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తదితరులు రన్నరప్ టీమ్‌కు బహుమతి అందజేశారు. చింతపల్లి మాజీ ఎమ్మెల్యే ఎం.వి.వి.సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన తనయుడు ఎం.వి.ఎస్.ప్రసాద్ ఈ పోటీలను నిర్వహించారు. పోటీల్లో 42 టీమ్‌లు పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఫైనల్ పోటీల్లో సామర్లకోట విన్నర్‌గా, రాజేంద్రపాలెం టీమ్ రన్నరప్‌గా నిలిచినట్టు తెలిపారు.

పాత నేరస్తులకు కౌన్సెలింగ్



డొంకరాయిలో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ శివకుమార్

మోతుగూడెం: డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తూ తెలంగాణ, ఏపీల్లోని వివిధ పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న పాత నేరస్తులకు శుక్రవారం ఎస్‌ఐ శివకుమార్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌టీపీఎస్ చట్టం కింద కేసు నమోదైతే పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్ తెరుస్తారన్నారు. ప్రస్తుతం మాదక ద్రవ్యాల నిర్మూలించడానికి ఈగల్ అనే ఒక కొత్త శాఖ అందుబాటులోకి వచ్చిందన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసుల్లో ముద్దాయిగా ఉంటే ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందన్నారు.

9న కార్మికుల దేశ వ్యాప్త సమ్మె

కశింకోట: కార్మికుల దేశ వ్యాప్త సమ్మె ఈ నెల 9న జరగనుందని, దీనిల్లో పాల్గొననున్న దృష్ట్యా మధ్యాహ్న భోజన పథకం కార్మికులు శుక్రవారం ఎంఈవో–2 కెవిఎస్ మూర్తికి సమ్మె నోటీసు ఇచ్చారు. సీఐటీయూ నేత శ్రీనివాసరావు, ఎండీఎం యూనియన్ అధ్యక్షురాలు శ్రీదేవి, కార్యదర్శి బి. సూర్యలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ను తక్షణమే రద్దు చేయాలన్నారు.

మన్యం వీరుడికి ఘన నివాళి

- వాడవాడలా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు
- గ్రామాల్లో సేవా కార్యక్రమాలు



రంపచోడవరం ఐటీడీఏలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పీవో సింహాచలం



డుంబ్రిగుడ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు



జీకే వీధిలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ కుమారి, నేతలు



ముంచంగిపుట్టు ఏకలవ్య పాఠశాలలో అల్లూరికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ సుమన్, తదితరులు



మారేడుమిల్లిలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



సాడేక్‌లో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సమరసతా సేవా ఫౌండేషన్ సభ్యుడు మత్స్యరాజు

డుంబ్రిగుడ: మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు జయంతిని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించా రు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, అధికారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు మాట్లాడా రు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చేసిన త్యాగం మరువలేనిదన్నారు. బ్రిటీష్ పాలకులకు గుండెల్లో భయాన్ని పుట్టించి, పడమటి దారిని చూపించిన మహా పోరాట యోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. నేటి యువత అల్లూరి పోరాట స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అల్లూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా అల్లూరి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డుంబ్రిగుడలో మండల అల్లూరి యువజన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కమ్మిడి సూర్యప్రకాశ్, నవసూర్యల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి పి.రాంబాబు అధ్యక్షతన రోగులకు రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. నాయకులు ఉదయ్, అబ్బస్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని జరిగిన వేడుకలో ప్రిన్సిపాల్ సుమన్, వైస్ ప్రిన్సిపాల్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో జరిగిన వేడుకలో సమరసతా సేవా ఫౌండేషన్ సభ్యుడు మత్స్యరాస మత్స్యరాజు, గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీపీ బోయిన కుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, మాజీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యు లు, సర్పంచ్‌లు, సీనియర్ సహాయకులు చిన్నయ్య పడాల్, వీఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని జరిగిన వేడుకలో ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.బాల హుస్సేన్‌రెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డి.వెంకటేష్‌బాబు, శాస్త్రవేత్తలు బి.ఎస్. సందీప్‌నాయక్,చింతపల్లి ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉగ్రంగి నర్సింగరావు, చింతర్ల సాగర్‌కుమార్, సీపీఎం నాయకులు చిన్నయ్య పడాల్, ధనుంజయ్, చిరంజీవి, సింహాచలం, ఆటో యూనియన్ అధ్యక్షుడు రమణ, రవి, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ ప్రసాద్, డీటీ కుమారస్వామి, ఎంపీడీవో ప్రసాద్, రాజేంద్రపాలెం సర్పంచ్ పి.సింహాచలం, ఎంపీటీసీ సభ్యుడు శివరామ్, జీసీసీ మాజీ చైర్మన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: స్వాతంత్ర పోరాటంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పోరటా స్ఫూర్తి యువతకు ఆదర్శప్రాయమని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అన్నారు. ఐటీడీఏ సమావేశపు హాలులో శుక్రవారం నిర్వహించిన అల్లూరి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీవో మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసి మహనీయుడు అల్లూరి అని ఆయన గుర్తుగా అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేశారన్నారు. డీడీ రుక్మాండయ్య, ఏపీవో డీఎస్‌పీ రమణ, డీఈవో మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వసుధ తదితరులు పాల్గొన్నారు. మారేడుమిల్లిలో జరిగిన వేడుకలో మాజీ ఎంపీటీసీ గొర్లె అనిల్ ప్రసాద్(బాబి), వనవాసి డైరెక్టర్ అనుదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెంలో: స్థానిక సీలేరు కాంప్లెక్స్ సీఈ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఈ రాజారావు, ఎస్‌ఈ చిన కామేశ్వరరావు, ఈఈ బాలకృష్ణ, ఎస్ఏఓ ప్రసాద్ పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలో జరిగిన వేడుకలో అల్లూరి సీతారామరాజు యవజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దంగేటి సత్తిబాబు, సీఐ నరసింహమూర్తి, ఎస్‌ఐ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మంపలో అల్లూరి స్మారక స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు తదితరులు



మోతుగూడెంలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది



అడ్డతీగలలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సీఐ నరసింహమూర్తి, ఎస్‌ఐ వినోద్ తదితరులు



రాజవొమ్మంగిలో అల్లూరికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి తదితరులు

మొరాయించిన ఆర్టీసీ బస్సు

- సాంకేతిక లోపంతో గంటపాటు నిలిచిన బస్సు
- ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు



జాతీయ రహదారి చాపరాయి వద్ద సాంకేతిక లోపంతో నిలిపోయిన పాడేరు- అరకులోయ ఆర్టీసీ బస్సు



బస్సులో ప్రయాణికుల పడిగాపులు

డుంబ్రిగుడ: మండల కేంద్రంలో పలు ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సు సర్వీసులు ఎక్కువగానే ఉన్నాయి. దీంతో గిరిజనులు ఎక్కువ మంది ఆర్టీసీ బస్సుల్లోనే రాకపోకలు సాగిస్తున్నాయి. భద్రత లేని ప్రైవేట్ వాహనాలకు దూరంగా ఉంటున్నారు. ఏజెన్సీలో ఆర్టీసీ బస్సులకు ఆదరణ బాగా ఉంది. గ్రామాల్లో తరచూ ఎక్కడో ఓ చోట తరచూ ఆర్టీసీ సర్వీసులు గంటల తరబడి నిలిచిపోతుండడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు.. ఇందులో భాగంగా అరకులోయ – పాడేరు మధ్యలో వెళ్లే బస్సు శుక్రవారం సాంకేతిక సమస్య వల్ల మొరాయించింది.దీంతో ప్రయాణికులు సుమారు గంటపాటు నిరీక్షించాల్సి వచ్చింది.
కు రోజు తిరుగుతున్న బస్సులు తరచూ ఏదో ఒక సాంకేతిక లోపంతో నిలిచిపోతున్నాయని పలువురు చెబుతున్నారు. కండీషన్‌లో లేని బస్సులను ఏజెన్సీ ప్రాంతాల్లో నడుపుతుండడంతో ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కండీషన్‌లో బస్సులు నడపాలని వారు కోరుతున్నారు.

బలరామావతారంలో జగన్నాథుడు



మునగపాక: మునగపాక, నాగులాపల్లి గ్రామాల్లో సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథుడు శుక్రవారం బలరామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి ఆయా గ్రామాల్లో జగన్నాథుని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి పూజలు చేశారు.
ఆదివారం జగన్నాథుడి పండగను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.